

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట

ఆదివారం 24 మార్చ్ 2024

# సిపి కార్యాలయాన్ని... సందర్శించిన ఐజీ



- పోలీస్ ల గౌరవ వందనాన్ని స్వీకరించిన ఐ జీ
- పారదర్శకంగా ఎన్నికల విధులు నిర్వహించాలి.
- ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు సిబ్బంది సమిష్టిగా విధులు నిర్వహించాలి.
- గ్రామాలను సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకోవాలి.
- ప్రతిరోజు ఆకస్మాత్తుగా వాహనాల తనిఖీలు నిర్వహించాలి.
- ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాలి.
- ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలి.
- ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ ఉండాలి.
- ప్రతిరోజు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేయాలి.






సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్ధిపేట సి పి కార్యాలయాన్ని శనివారం రోజున ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మల్టీ జోన్ . 1 ఏ వి రంగనాథ్ సందర్శించారు.ముందుగా పోలీస్ ల గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం సిపి అనూరాధ ఐ జీ కి పూల మొక్కను అందజేశారు. జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితి అసెంబ్లీ నియోజకవర్గాలు పార్లమెంటు నియోజకవర్గ పరిధి, పోలింగ్ లోకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, ఇటికల్ పోలింగ్ కేంద్రాలు, జిల్లాలో ఉన్న ఓటర్లు సబ్ డివిజన్లు, పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, ఎన్నికల సందర్భంగా సెక్యూరిటీ ప్లాన్ తదితర అంశాల గురించి ఆయనకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈ సందర్భంగా ఐ జీ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల సందర్భంగా అధికారులు సిబ్బంది పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహించడానికి అధికారులందరూ సమిష్టిగా విధులు నిర్వహించాలన్నారు. శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలన్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను సందర్శించి ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలని తెలిపారు. శాంతి భద్రతల విషయంలో నిక్కచ్చిగా విధులు నిర్వహించాలన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు.

గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమూలంగా నిర్మూలించాలని తెలిపారు.

క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.

వివరాలు 2లో

ఎంసిఎంసి - మీడియా సెంటర్‌ను...

## పరిశీలించిన కలెక్టర్..!







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్) లోఏర్పాటు చేసిన మీడియా సెంటర్,మీడియా సర్టిఫికేషన్ ఆండ్ మానిటరింగ్ కమిటీ(ఎం.సి.ఎం.సి) ని జిల్లా ఎన్నికల అధికారి / కలెక్టర్ క్రాంతి వల్లూరు , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి శనివారం పరిశీలించారు . మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను ,ఎం.సి.ఎం.సి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.

వివరాలు 2లో

## జర్నలిస్టుల డిమాండ్‌లు కేంద్రం పరిష్కరించాలి

మెదక్‌లో భగత్ సింగ్‌కు నివాళులు



వివరాలు 8లో

## శాంతి భద్రతలకు కృషి చేయాలి

నూతన సి.ఐను సన్మానించిన కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి



వివరాలు 4లో

## 5 కే రన్ కార్యక్రమానికి హాజరైన : జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



వివరాలు 2లో

# సిపి కార్యాలయాన్ని... సందర్శించిన ఐజీ

*మొదటిపేజీ తరువాయి...*

ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని, విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించాలని, ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలని సూచించారు. అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. విధినిర్వహణలోఅలసత్వం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా ట్రబుల్ మంగర్స్, గత ఎన్నికల కేసులలో ఉన్న నిందితులను, కేడీలను, డీసీలను, సస్పెక్ట్ లను బైండోవర్ చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న నాన్ బేలబుల్ వారెంట్స్ వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలన్నారు. కష్టపడి పనిచేసే డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. అరెస్ట్ పెండింగ్ ఉన్న కేసులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కేసులల్లో ఉన్న నిందితులను అరెస్టు చేయాలని చెప్పారు. ల్యాండ్ కేసులు, సివిల్ కేసులలో, ఎస్ఓపి ప్రకారం పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రతి సిడిపై లో ప్లాన్ అఫ్ యాక్షన్ ఉండాలని తెలిపారు. ఓల్డ్ పెండింగ్ ఉన్న కేసులలో ఇన్వెస్టిగేషన్ త్వరగా పూర్తిచేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నమోదైన కేసులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి చార్జిషీట్ వేసి, పెండింగ్ లేకుండా చేసినందుకు అధికారులను అభినందించారు. లాంగ్ పెండింగ్ ఉన్న కేసులను రివ్యూ నిర్వహించి సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. పోక్స్, ఎస్సీ ఎస్టీ కేసులలో ఇన్వెస్టిగేషన్ 60 రోజులలో పూర్తిచేసి చార్జిషీట్ వేయాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా బార్డర్ పోలీస్ స్టేషన్ మరియు ఇతర జిల్లా అధికారులతో తరచుగా మాట్లాడి సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ వర్క్ బాగా చేయాలని సూచించారు. ఫైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,సైబర్ నేరాలలో ఫ్రిజ్ అయిన డబ్బులను త్వరగా బాధితులకు ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి పట్టుకొని నిందితులను అరెస్టు చేసినందుకు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ ను ఆనందించారు. ప్రతి కేసులో నిజం గెలవాలి బాధితులకు న్యాయం జరగాలని, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరవకుండా టాస్క్ ఫోర్స్ పోలీసులు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటుచేసి రవాణాకు మూల కారకులను గుర్తించి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి పై డెక్ ఆపరేషన్ చేసి హైదరాబాద్ పోలీసులకు పెద్ద ఎత్తున గంజాయి పట్టించిన గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, గౌరారం ఎస్ఐ శివకుమార్, ములుగు ఎస్ఐ విజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది మహేష్, పరుశురామ్, మహిళా కానిస్టేబుళ్లు షకీరా, జ్యోతి లను అభినందించి నగదు రివార్డు అందజేశారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డిసిపిలు రాంచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, ఏసీపీలు మధు, సతీష్, పురుషోత్తం రెడ్డి, శ్రీనివాస్, రవీందర్, సుమన్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ గురుస్వామి, ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, ఇన్స్పెక్టర్/ సీఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిఎంసి - మీడిమా సెంటర్‌ను... పరిశీలించిన కలెక్టర్..!

*మొదటిపేజీ తరువాయి...*




ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. మెదక్ , కామారెడ్డి జిల్లాల ఎం.సి.ఎం.సి నొడల్ అధికారులతో కలిసి ఎప్పటికపుడు మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ, సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కోరారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సి.ఎం.సి) ఏర్పాటు ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం,పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకటనలు అభ్యర్థి ఎన్నికల వ్యయం లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. శాటి లైట్ ఛానల్ లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా,ఈ పేపర్ లో ప్రకటనలు,బల్క్ ఎస్.ఎం.ఎస్.,వాయిస్ మెసేజ్ లు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా రాజకీయ ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేసారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో డి.అర్. ఓ పద్మజారాణి , జిల్లా పౌర సంబంధాల అధికారి జి ఏడుకొండలు , ఏవో పరమేష్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన : జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోక్సభ ఎన్నికల నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మరియు డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గత శాసనసభ ఎన్నికల సందర్భంగా మీడియా సెంటర్ ద్వారా నిర్వహించిన విధుల సమాచారాన్ని డిపిఆర్ రవికుమార్, డిఈ ఐ-పిఆర్ తిరుపతి నాయక్ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ ( ఎన్ జి ఎస్ పి), సి విజిల్ 1950 డిస్ట్రిక్ట్ కాంట్రాక్ట్ సెంటర్ ను పరిశీలించి ఎన్నికల సంబంధించిన వివరాలను మీడియా సెంటర్ ద్వారా లోక్ సభ ఎన్నికల వివరాలను మీడియాకు అందించాలని, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలలో వచ్చే ఫేయిడ్ న్యూస్ ను మానిటర్ చేయాలని, 1950 డిస్టిక్ కాంటాక్ట్ సెంటర్ ద్వారా ఎన్నికల సంబంధం ఫిర్యాదులను స్వీకరించాలని, సి విజిల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిశీలించి ముగించేలా సంబంధిత ఎన్నికల అధికారులకు సమాచారం అందించాలని, సోషల్ మీడియాలో వచ్చే రాజకీయ సంబంధం అంశాలను ప్రత్యేకంగా పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రహమాన్, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ మధుసూదన్ సమాచార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి ఓటమి ఖాయం

## -మండల అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్



చిన్న కోడూర్, మేజర్ న్యూస్: మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థిని కేసీఆర్ ప్రకటించినప్పుడే వెంకట్రాంరెడ్డి ఓటమి ఖాయమైందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మీసం నాగరాజు యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గత సిద్దిపేట జిల్లా కలెక్టర్ గా ఉంటూనే బిఆర్ఎస్ నాయకుడిగా పని చేస్తూ అవినీతికి పాల్పడి రైతులను మోసం చేశాడని ఆరోపించారు. రైతులపై లాఠీచార్జ్ చేసి భూములు అన్యాయంగా గుంజుకున్న వెంకట్రాంరెడ్డికి మల్లన్న సాగర్,రంగనాయక సాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్ భూ నిర్వాసితుల కుటుంబాలు ఒక్క ఓటు వేయరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలను ఆదుకునేందుకు ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేలా పాలన కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటిల్లో ఇప్పటికే 5 పథకాలు అమలు జరిగాయన్నారు. సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని,ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్టానం మెదక్ అభ్యర్థి గా ఎవరిని ప్రకటించిన భారీ మెజారిటీ తో గెలిపించుకుంటామన్నారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కంకణ బద్దులై పని చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సంధబోయిన పర్శరాం, సెక్రటరీ కోరిమి రాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉడుత జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల స్వామి, ఎన్ఎస్ యూఐ మండల ప్రధాన కార్యదర్శి మేడిపల్లి రాజేందర్, సీనియర్ నాయకులు పుచ్చకాయల వెంకట్ రెడ్డి, పన్యాల వెంకట్ రెడ్డి, అనుపటి విజయ్ కుమార్,కూన శ్రీను, నముండ్ల వినోద్, సికింద్లపూర్ శ్రీనివాస్ రెడ్డి,గుండు వెంకట్ పాల్గొన్నారు.

# 5 కే రున్ కార్యక్రమానికి హాజరైన : జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : లోక్ సభ ఎన్నికలు 2024 ఓటర్ అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుండి సిద్ధిపేట అసెంబ్లీ నియోజకవర్గం ఏఆర్ఓ మరియు ఆర్డీవో సదానందం మరియు స్వీప్ నోడల్ అధికారి డిఆర్డిఓ జగదేవ్ ల ఆధ్వర్యంలో 5 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ 5కే రన్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన జిల్లా కలెక్టర్ మన చౌదరి జెండా ఊపి 5 కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అనేది చాలా కీలకమైనదని అన్నారు.లోక్ సభా ఎన్నికలలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.

# నేర్చుకోవడమనేది నిరంతర ప్రక్రియ

## గీతం అధ్యాపక వికాస కార్యక్రమ ప్రారంభోత్సవంలో వక్తలు








హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నేర్చుకోవడమనేది నిరంతర ప్రక్రియ అవి, బోధనా నైపుణ్యాలను పెంపొందించడానికి, విద్య నాణ్యత మెరుగుపరచడానికి అధ్యాపకులకు నిరంతర శిక్షణ అవసరమని వక్తలు అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్పీ) ఆధ్వర్యంలో 'శిక్షకులకు శిక్షణ' పేరిట శనివారం ఒకరోజు ఆధ్యానిక నికాన కార్యక్రమాన్ని నిర్వహించారు . అధ్యాపకులను వర్తమాన అవసరాలకు అనుగుణంగా తీర్చదిద్దడానికి, వారి నైపుణ్యాలు, జ్ఞానాన్ని పెంపొందించడం –లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆర్ఎక్స్ సెల్లా వ్యవస్థాపకుడు, డైరెక్టర్, గతంలో డాక్టర్ రెడ్డీస్ లో శిక్షకుడిగా పనిచేసిన బెదద్యుతి చక్రవర్తి ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈఎఫ్డీపీ లో పాల్గొన్న వారికి ప్రాజెక్టు–ఆధారిత అభ్యానం, పరిశోధన– నమ్మగ బోధన, విద్యార్థి–కేంద్రీకృా ఎడు అభ్యాసాలను చక్రవర్తి పరిచయం చేశారు. సాంకేతికత – ఆధారిత అభ్యాస పద్ధతులను నేర్చుకోవడంలో సహాయ పడటానికి, విద్యార్థుల పురోగతి, అభ్యాసానికి సంబంధించిన నిర్మాణాత్మక,సంగ్రహణ అంచనాల ను అభివృాఎద్ధి చేయడానికి ఈ శిక్షణ సహాయ పడుతుందన్నారు. తొలుత, ఈ కార్యక్రమాన్ని ఎస్పీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ ప్రారంభించి, అతిథిని జ్ఞాపికతో సత్కరించారు. ఆ తరువాత ఎఫ్ డీపీ వినూత్నంగా డిజిటల్ విధానం లో ప్రారంభించారు. మారుతున్న అనసరాలకు అనుగుణంగా అభివృాఎద్ధి చెందుతున్న సాంకేతికత లు,బోధనా పద్ధతులు,మూల్యాంకన వ్యూహాలకు అనుగుణంగా సాత్యాంశాల బోధన ఉండాలని డాక్టర్ శివకుమార్ అభిప్రాయపడ్డారు. జంట నగరాల చుట్టుపక్కల ఉన్న పలు ఫార్మసీ కళాశాలల నుంచి దాదావు 40 మందికి పెగ్గా అధ్యాపకులు ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో పాల్గొన్నారు. వారందరికీ ముగింపు సదస్సులో ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. జీఎస్ పీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బొప్పాదిత్య ఛటర్జీ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేయడంతో పాటు వందన సమర్పణ కూడా చేశారు. గీతమ్ ను సందర్శించిన సాయి మేధా ఇన్ స్టిట్యూట్ విద్యార్థులు, హైదరాబాద్, కోఠిలోని సాయి మేధా ఇన్ స్టిట్యూట్ కు చెందిన దాదావు 800 మంది డిప్లొమా విద్యార్థులు శనివారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించడంతో పాటు గీతం ప్రవేశ పరీక్షను కూడా రాశారు. ఈ విద్యార్థులందరి తో గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి ముఖాముఖి నిర్వహించారు. గీతమ్ లోని మౌలిక సదుపాయాలు,నిర్వహిస్తున్న కోర్సులు, ప్రయోగశాలలు, కెరీర్ గైడెన్స్ అవకాశాలు, వ్యవస్థాపకులుగా విద్యార్థులు ఎదగడానికి తోడ్పడే వెంచర్ డెవలప్ మెంట్ కేంద్రం, విద్యార్థుల సంపూర్ణ పరిణితికి ఉపకరించే విద్యార్థి క్లబ్బు, హాస్టళ్ల వసతి, రవాణా సదుపాయాలు వంటి వివరాలను ఆయన విద్యార్థులకు తెలియజేశారు. వారి సందేహాలను నివృాఎత్తి చేశారు. ఆ తరువాత గీతమ్ లోని వివిధ ఇంజనీరింగ్ విభాగాధిపతులు ఆయా విభాగాల వారీగా (ఈసీఈ, మెకానికల్, సివిల్, సీఎస్ ) విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. గీతమ్ లోని వసతులను స్వయంగా వీక్షించేలా క్యాంపస్ టూర్ ను ఏర్పాటు చేశారు. విజయవంతంగా ముగిసిన ఈ కార్యక్రమాన్ని గీతం అడ్మిషన్ల విభాగం సమన్వయం చేసింది.

## కబ్జాకు యత్నించిన వారిని వదిలిపెట్టేది లేదు : కోలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని చెరువును కొందరు కబ్జాకు పూనుకోవడంపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను, చెరువులను కాపాడుతామని, ఎవరైనా కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ సర్వే నెంబర్ 324లో ఉన్న చెరువు బిఆర్ఎస్ నాయకుల ద్వారా కబ్జాకు గురి అవుతుందని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆ చెరువును సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడి చెరువు కబ్జా కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## సి.సి.ఎల్.ఏ. అసిస్టెంట్ సెక్రెటరి కె. రామకృష్ణను సత్కరించిన డిప్యూటీ తహసీల్దార్ డి. సునీల్‌కుమార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డిప్యూటీ కలెక్టర్‌గో పదోన్నతి పొంది పోస్టింగ్‌కోసం వేయింటింగ్‌లోనున్న కేతావత్ రామకృష్ణ అబిడ్స్‌లోని సి.సి.ఏల్.ఏ. కార్యాలయంలో అసిస్టెంట్ సెక్రెటరిగా కె. రామకృష్ణ ఇటీవలే పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆసిఫ్‌నగర్ మండల డిప్యూటీ తహసిల్దార్ డి. సునీల్‌కుమార్ మర్యాద పూర్వకంగా ఆయననుకల్సి ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ సూపరింటెండెంట్ ఎస్. రాములు,తహసిల్దార్ రమేష్ పాక, డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్‌రెడ్డి,ఆర్.ఐ. మోహన్‌లు పాల్గొని అసిస్టెంట్ సెక్రెటరి కె. రామకృష్ణను పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.



## అక్రమార్జన అక్రమార్జన సంస్కృతిని

### అదుపుచేయటానికి ప్రభుత్వాలు మాత్రమే కాదు

### సామాన్య ప్రజలు కూడా పూనుకోవాలి

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: దేవుడు సర్వాతర్యామి అన్నట్లుఅక్రమార్జన, అక్రమార్జన సంస్కృాఎతిఅన్ని రంగాలకు పాకిందని ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు ఓ ప్రకటనలో తెలిపారు. అక్రమార్జన, అక్రమార్జన సంస్కృాఎతిని అదుపుచేయటానికి ప్రభుత్వాలేకాదు ప్రజలుకూడా ఉద్యమ రూపంలో ముందుకురావాలన్నారు. ఈనాడు ప్రజలు ఎదుర్కొంటున్నసమస్యలన్నింటికి మూలకారణంఅక్రమార్జన,అక్రమార్జన సంస్కృాఎతే! ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుగా అక్రమార్జన, అక్రమార్జన సంస్కృాఎతిని అదుపు చేయాలన్నారు.. ప్రజలు చూస్తూ మౌనంగా వుంటే పాలకులలో, పాలనలో మార్పురాని మాట నిజం అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు పారదర్శక పాలన, బాధ్యతగల పాలన సుపరిపాలన కలలుగానేమిగిలిపోయేది నిజం అని స్పష్టం చేశారు.

## మహబూబ్‌నగర్ రెవెన్యూ డివిజన్ ఆర్డీవోగా ఈ.నవీన్ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా రెవెన్యూ విభాగానికి చెందిన నాటి తహసిల్దార్ ఈ. నవీన్ హైదరాబాద్ జిల్లాలోని ఆసిఫ్‌నగర్, బండ్లగూడ, ఖైరతాబాద్,బహదూర్‌పురా తదితర మండలాల్లో తహసిల్దార్‌గా విధులు నిర్వహిస్తూ,ఆర్డీవోగా పదోన్నతి పొంది కామారెడ్డి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ, గత కొన్ని రోజుల క్రితం ఏన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లానుంచి మహబూబ్‌నగర్ రెవెన్యూ డివిజన్ ఆర్డీవోగా ఈ. నవీన్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లాకు చెందిన పలువురు తహసిల్దార్లు, ఆర్డీవోలు,మండల కిందిస్థాయి అధికార సిబ్బంది ప్రత్యేకంగా ఆయననుకల్సి అభినందనలు తెలియజేశారు.

## దివంగత ఎమ్మెల్యే లాస్యనందితకు ఘననివాళి

### లాస్యనందిత చిత్రపటానికి గులాబీశ్రేణుల ఘన నివాళి

### లాస్యనందిత సేవలను కొనియాడిన బీఆర్ఎస్ నేతలు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత నెలమాసికం సందర్భంగా బీఆర్ఎస్ నేతలు ఆమెకు ఘననివాళి అర్పించారు. ఎమ్మెల్యే లాస్యనందిత దూరమై.. నెలరోజులు గడిచిన నేపథ్యంలో గులాబీశ్రేణులు ఆమె సేవలను కొనియాడారు. కార్ఖానా గృాఎహలక్ష్మి కాలనీలోని లాస్యనందిత నివాసంలో ఆమె చిత్రపటానికి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పుష్పాంజలి ఘటించారు. జోహార్ లాస్యనందిత, జోహార్ సాయన్న నినాదాలతో హోరెత్తించారు. ప్రజాసేవ చేస్తూ మంచి పేరు తెచ్చుకున్న లాస్యనందిత కంటోన్మెట్ ప్రజలందరి గుండెల్లో నిలిచిపోయారని బీఆర్ఎస్ నేతలు కీర్తించారు. లాస్యనందితకు నివాళి అర్పించిన వారిలో బీఆర్ఎస్ నేతలు మురళీ యాదవ్, భాస్కర్ ముదిరాజ్, ఆనంద్, రాజు యాదవ్, శత్రుఘ్న మధు, శేఖర్, హ్యాపీ టీమ్ సభ్యులు, పలువురు గులాబీ క్యాడర్ ఉన్నారు.

# భారీ నగదు పట్టివేత



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి సిపి అనూరాధ ఆదేశాల మేరకు విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని గజ్వేల్ సి ఐ సైదా, అడిష్నల్ సి ఐ ముత్యం రాజు అన్నారు. ఈ సందర్భనీగా వారు మాట్లాడుతూ ఈ నెల 22 న అందాజ రాత్రి 9 గంటల సమయమున గజ్వేల్ సిబ్బంది మరియు కేంద్ర బలగాలు సిఐఎస్ఎఫ్ సిబ్బందితో కలసి గజ్వేల్ పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేయుచుండగా కారు నెంబర్ టి ఎస్ 36సి -198 గలదానిలో యజమాని బచ్చు రత్నాకర్ తండ్రి రాములు, వయస్సు 45 సంవత్సరములు, గ్రామం రాయపోల్, తన యొక్క కారులో 50 లక్షల రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకొని వెళ్ళుచుండగా సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు 50 వేలకు మించి ఎవరు కూడా డబ్బులు వాహనాలలో తీసుకొని వెళ్లవద్దని సూచించారు. ఎక్కువ తీసుకొని వెళ్ళినచో తప్పకుండా దానికి సంబంధించిన పత్రాలు వెంబడి ఉంచుకోవాలని సూచించారు. లేకుంటే డబ్బులను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. డబ్బులను ఐటీ డిపార్ట్మెంట్ కు అప్పగించడం జరుగుతుందన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఉన్న గ్రీవెన్స్ కమిటీకి ద్వారా ఐటీ డిపార్ట్మెంట్ కు అప్పగించడం జరుగుతుందన్నారు. సదరు బాధితుడు అక్కడికి వెళ్లి అధికారులకు డబ్బులకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు చూపించి రిలీజ్ చేసుకోవచ్చని తెలిపారు.

# బొల్లారం పారిశ్రామిక వాడలో మాదకాద్రవ్యాలు పట్టివేత

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పారిశ్రామిక వాడలో డ్రగ్స్ కలకలం చెలరేగింది .పారిశ్రామిక వాడలోని మెడికేమ్ ల్యాబ్స్ పరిశ్రమ లో శుక్రవారం ఇంటర్ పోల్ సమాచారంతో అధికారులు దాడులు చేపట్టారు.పరిశ్రమలో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు సోదాలు నిర్వహించారు.ఈ సోదాల్లో సుమారు కోట్ల రూపాయల విలువ చేసే 2.4 కిలో ల ఆల్ఫా పిహెచ్ పి డ్రగ్ ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.అధికారుల పరిశీలన లో కొన్ని సంవత్సరాల నుండి ఈ డ్రగ్ తయారు చేసి ఎక్కడికి తరలిస్తున్నారో విచారణ జరిపిస్తున్నామని అధికారులు తెలిపారు.ఈ వ్యవహారానికి సూత్రధారులు పరిశ్రమ ఎండి శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తులను డ్రగ్ కంట్రోల్ అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. ప్యాకెట్లు లలో ఈ డ్రగ్ విదేశాలకు ఎలా తరలిస్తున్నారో అధికారులు విచారణ జరిపిస్తున్నారు.దీనిలో కొంత వరకు హైదరాబాద్ నగరంలో కూడా సప్లై చేసినట్లు డ్రగ్ కంట్రోల్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# శాంతి భద్రతలకు కృషి చేయాలి

## నూతన సి.ఐను సన్మానించిన కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం పురపాలక సంఘం సి.ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గంగాధర్ ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పలువురు కౌన్సిలర్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చంద్రారెడ్డి తో కలిసి కౌన్సిలర్లు సీ.ఐను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పురపాలక సంఘం లో శాంతి భద్రతల స్థాపనకు కృషి చేయాలని ఈ సందర్భంగా చంద్రారెడ్డి సి.ఐ'ని కోరారు.శాంతి భద్రతల పరిరక్షణలో తమ సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. బొల్లారం పురపాలక సంఘం కి రావడం పై సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పి.సంతోషా లక్ష్మారెడ్డి, గోపాలమ్మ , చంద్రయ్య , స్థానిక నాయకులు సంపత్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి, రమణయ్య, మాజీ ఎం.పీ.టీ.సీ కృష్ణంరాజు, రాజ్ గోపాల్ , చంద్రారెడ్డి , పరుశురాం , వెంకటయ్య, నర్సింహా రాజు , వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణ కోసం... విద్యార్థులకు కరాటే అవసరం



మద్దూర్/మేజర్ న్యూస్ : ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో అవసరమని మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వప్న అన్నారు. రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్షణ ప్రశిక్షన్ కార్యక్రమంలో భాగంగా గత ఏడాది డిసెంబర్ 15వ తేదీ నుండి నిర్వహిస్తున్న కరాటే శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసిందని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసం కొరకు ఈ కరాటే శిక్షణ కార్యక్రమం బాలికలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గ తేడాది నుంచి కరాటే శిక్షణలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు వివిధ రకాల బెల్టులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే ట్రైనర్ ఎం రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని పుల్లూరు గ్రామానికి చెందిన జంగం యాదగిరి ఇటీవల గుండెపోటుతో అకాల మరణం పొందాడు.1996 - 97 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుల్లూరులో తనతో కలిసి పదవ తరగతి చదివిన క్లాస్మేట్స్ మిత్రులందరికీ ఆర్థిక సహాయాన్ని పోగుచేసి శనివారం యాదగిరి కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. 29,500 ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ యాదగిరి అకాల మరణంజీర్ణించుకోలేకపోతున్నామన్నారు. తమ బాల్య మిత్రుని కుటుంబానికి భవిష్యత్తులో కూడా బాసటగా ఉంటామని తెలిపారు. పిల్లల చదువు కోసం తమ వంతు సహకారాన్ని అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి బాల్యమిత్రులు రవి, దేవయ్య, వెంకటస్వామి, జస్వంత్ రెడ్డి, ఉడుత రవి,మహిపాల్ రెడ్డి, చందు, భూపాల్, సత్యనారాయణ, కిషన్, శ్రీనివాస్, పరమేశ్వర్, సత్యం, అశోక్, ఏకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్ర పల్లకి సేవలో పాల్గొన్న భక్త జనం



రేగోడు సూర్య- మేజర్ న్యూస్:శ్రీ బర్దిపూర్ దత్త గిరి మహారాజ్ పల్లకి సేవ పాదయాత్ర డాక్టర్ మహంతి సిద్దేశ్వర గిరి మహారాజ్ ఆధ్వర్యంలో బెల్లాపూర్ ఆశ్రమం నుండి మొదలై శుక్రవారం రాత్రి రేగోడు మండలంలోని టి. లింగంపల్లి గ్రామానికి శ్రీ దత్తగిరి మహారాజ్ పాదయాత్ర పల్లకి సేవ చేరుకుంది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావు, గ్రామస్తులతో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి పాంపాటి నర్సింగ్ రావు, మచ్చేందర్ పాటిల్ ల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం ఉదయం పల్లకి సేవకు ప్రత్యేక పూజలను చేశారు. ఈ పాదయాత్ర పల్లకి సేవ వివిధ గ్రామాల మీదుగా పూజలు అందుకుంటూ వారం రోజుల తర్వాత శ్రీ దస్తగిరి మహారాజ్ ఆశ్రమానికి చేరుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బోరంచ, సిందోల్ తదితర గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని సత్యగామా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుల 60 కుటుంబాలు ఎమ్మెల్యే స్వగృహంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గైని కిష్టయ్య మాజీ వార్డు సభ్యులు సంగమని సునీల్ సాయిలు నర్సింలు సంగమేష్ మొగులమ్మ శ్రీదేవి నీలమ్మ శ్రీకాంత్ రత్నయ్య మహేష్ వీరయ్య సుశీల అంజయ్య శంకర్ నాగయ్య రూబీ వినోద్ నారాయణ ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శోభ అశోక్ రెడ్డి మాజీ ఎంపిటిసి పండరి రెడ్డి తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకర్ ముదిరాజ్ మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి రాములు గోపాల్ రెడ్డి విట్టల్ ప్రభు శ్రీనివాస్ రెడ్డి లింగమయ్య రామ్ రెడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

# ప్రగతి చక్రం అవార్డ్ల కార్యక్రమానికి హాజరైన మెదక్ రీజినల్ మేనేజర్ ప్రభులత




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : టిఎస్ఆర్టిసి లో ఎన్నడూ లేనటువంటి విధంగా మేనేజింగ్ డైరెక్టర్ ఈసారి నూతనంగా పథకాలను ప్రవేశ పెడుతూ అన్ని రకాల ఉద్యోగుల కృషిని గుర్తించి గౌరవించాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలలో ప్రగతి చక్రం అవార్డు అందజేయడం జరుగుతుందని సిద్ధిపేట డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి అన్నారు. అవార్డుల ప్రదానోత్సవం లో భాగంగా శనివారం రోజున సిద్ధిపేట మరియు దుబ్బాక డిపోలలో అన్ని వర్గాల ఉద్యోగుల పని నైపుణ్యాన్ని గుర్తించి సిద్ధిపేట డిపోలో ప్రగతి చక్రం అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మెదక్ రీజినల్ మేనేజర్ ప్రభులత మాట్లాడుతూ ఉద్యోగులందరూ బాగా పనిచేసి ప్రయాణికుల మన్ననలతో పాటుగా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు.సిద్ధిపేట మరియు దుబ్బాక డిపోలో అన్ని స్థాయిలో 46 మంది ఉద్యోగులు మెరుగైన సేవలు గుర్తించి వారికి అభినందన పత్రాలు ఇవ్వడం జరిగినదన్నారు. వేసవికాలం ఎండలు బాగా ముదురుతున్న దృష్ట్యా ఉద్యోగులకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిద్ధిపేట డిపో బి ఎస్ రెడ్డి డ్రైవర్ 32 సంవత్సరాల నుండి మరియు దుబ్బాక డిపో డ్రైవర్ పి.కనకయ్య 17 సంవత్సరాల నుండి ఎలాంటి యాక్సిడెంట్ చేయకుండా ఉన్నందుకు వారికి ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది.ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పనిచేసి సిద్ధిపేట/దుబ్బాక డిపోలను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో తీసుకురావాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీరు రంజిత్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ ఎస్ .మహేశ్వరి ,దుబ్బాక సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ జి.కనక లక్ష్మి మరియు పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



బెజ్జంకిసూర్యన్యూస్: మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో విప్లవ వీరుడు, దేశ స్వాతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారితో పోరాడిన తీరును సీపీఐ,ఏఐవైఎఫ్ నాయకులు స్మరించుకున్నారు.కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి, మండల కార్యదర్శి బోనగిరి రూపేష్,ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి దొంతరవేణి మహేశ్,నాయకులు బోనగిరి శేషు కుమార్, రవి,శ్రవణ్,నర్సయ్య,బాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండలంలోని పోతాన్ పల్లి (ఖీ) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నీరుడి సాయిలు సంగారెడ్డి లోని వెల్ నెస్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని శనివారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి వెంట జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు మాజీ సర్పంచ్ కృష్ణ జిల్లా నాయకులు లక్ష్మణ్ నాయక్ నాయకులు శంకర్ సాయి రెడ్డి శ్రీధర్ రెడ్డి భూపాల్ రెడ్డి సంజీవరెడ్డి భూమ్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి



బెజ్జంకి,సూర్యన్యూస్: జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని కరీంనగర్ ఎంపీ,బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు.ఇటీవల నూతనంగా ఎన్నికైన బెజ్జంకి ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి,సభ్యులకు బండి సంజయ్ శనివారం ఒక ప్రకటనలో అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

## జిల్లా పరిశ్రమల మేనేజర్ కృష్ణ మూర్తి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; స్థానిక కావేరి ఐరన్ స్టీల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ శంకరంపేట్ వారి అధ్వర్యంలో లో శనివారం ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ కృష్ణ మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు వజ్రయుధం అని ,ఓటు హక్కు ప్రతి ఒక పౌరుడు వినియోగించుకోవాలన్నారు.ఓటు హక్కు అందరికీ సమానం అని అన్నారు. ఓటు వేయడం వల్ల మాత్రమే దేశం లో మార్పు సాధ్యం అన్నారు . ఉద్యోగుల తో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో పరిశ్రమ యాజమాన్యం,పరిశ్రమ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అభ్యసన కృత్యాల వేడుకలు




కోహెడ సూర్య మేజర్ న్యూస్ :మండలంలోని వింజపల్లి గ్రామం లో పెరుకలగడ్డ పాఠశాల యందు నో బ్యాగ్ డే సందర్భంగా పిల్లల తో ఉపాధ్యాయులు రవివర్మ, మమత నేతృత్వంలో అభ్యసన కృత్యాలు ప్రదర్శన ఘనంగా జరిగాయి.ప్రొజెక్టర్ వీడియో పాఠాలు తిలకించి ఇంగ్లీష్ సామర్థ్యాలు నేర్చుకునేవిధంగా ప్రధానోపాధ్యాయులు రవివర్మ పాఠాలను ప్రదర్శన చేశారు.హలీలీ సందర్భంగా వివిధ రకాల రంగులతో పిల్లలు పాటలు పాడుతూ జాజిరి ఆటలు ఆడారు.జాజిరి ఆటలో జల పరిరక్షణ కోసం పాటలు పాడారు.సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి భాస్కర్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన కృత్యాలను పరిశీలించి ఉత్సాహంగా పాల్గొన్నారు.పాఠశాల వీడియో పాఠాలను తిలకించి అభినందించారు.జల రక్షణ జాజిరి చైతన్య పాటకు అభినందిస్తూ ఉపాధ్యాయులు రవివర్మ ని మెమెంటో తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు, సీఆర్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతు వేదికలో పోషణ పక్వాడ కార్యక్రమం




మద్దూర్/ మేజర్ న్యూస్ : పోషణ పక్వాడ వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని లద్నూర్ గ్రామ రైతు వేదికలో అంగన్వాడీలు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుధీర్ రాజ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషణ పక్వాడ వారోత్సవాల్లో భాగంగా లద్నూర్ గ్రామ రైతు వేదికలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. గర్భిణీలు కిశోర బాలికలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. చిరుధాన్యాలు తీసుకోవడం వలన కాల్షియం ఐరన్ ఫైబర్ తదితర పోషకాలు అంది వాటి వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ స్టువర్ట్ సన్, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ బాటలో యువత ప్రగతిశీల ఉద్యమాలను నిర్వహించాలి

## బషీర్‌బాగ్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ గుమ్మడి అనురాధ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బషీర్బాగ్ న్యాయ కళాశాల లో పొడపంగి నాగరాజు అధ్యక్షతన భగత్ సింగ్, రాజ్ గురు , సుఖదేవ్ ల 93వ వర్ధంతి విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన బషీర్బాగ్ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ గుమ్మడి అనురాధ వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ... స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర ఆజారామం అన్నారు. ధైర్యానికి,త్యాగానికి, ప్రతీకగా నిలిచిన భగత్ సింగ్, దేశభక్తి కి ప్రతిరూపంగా.. వీరత్వానికి మారుపేరుగా ,సమాజ విముక్తి కోసం తన ప్రాణాలను తృాఎణప్రాయంగా అర్పించిన మహనీయుడన్నారు. అతని జీవితం నేటి తరానికి ఆదర్శం, ఉత్తేజితమని చెప్పారు. సమాజంలో మార్పు కోసం పోరాడుతున్న వారికి స్ఫూర్తి చిహ్నమని కీర్తించారు. బ్రిటిష్ సామ్రాజవాదానికి వ్యతిరేకంగా పోరాటం నడిపి,ఇంక్విలాబ్ జిందాబాద్... విప్లవం వర్ధిల్లాలనే నినాదం, దేశం అంతటా మారుమోగిందనీ గుర్తు చేశారు. పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా యువత బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడారనీ వెల్లడించారు. ఈ క్రమంలో 1931 మార్చి 23న బ్రిటిష్ ప్రభుత్వం భగత్ సింగ్, రాజు గురు ,సుకుదేవులను ఉరితీసింది. వీరి మరణ అనంతరం పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు కొనసాగాయి. వారి జీవితం నేటి యువతకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. వారు అందించిన స్ఫూర్తితో విద్యార్థులు సమాజంలో జరుగుతున్న దోపిడీ, పీడనలకు, అసమానతలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. దేశభక్తి పేరుతో జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా, అందరికీ సమానమైన హక్కుల కోసం యువత ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల విద్యార్థులు సాంబ,హాఫీజ్ బాయ్, పృ ఎధ్వి,రమేష్,అభి, పావని, చైతన్య, వంశీ, శ్రీను,రవి తదితరులు పాల్గొన్నారు

# ల్యాండ్ లార్డ్ సంస్థ ఆటవిక చర్యలు ఆపాలి : లెజెండ్ మారిగోల్డ్ అసోసియేషన్ సభ్యులు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ల్యాండ్ లార్డ్, ఆర్డిబి లెజెండ్ కంపెనీలు సంయుక్తంగా నిర్మిస్తున్న లెజెండ్ మారిగోల్డ్ విల్లాస్ లో ల్యాండ్ లార్డ్ కంపెనీ ఆ కమ్యూనిటీ కి తాళం వేయడాన్ని లెజెండ్ మారిగోల్డ్ విల్లాస్ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. శనివారం లెజెండ్ మారిగోల్డ్ విల్లాస్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 లో నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న ప్రాజెక్టులో ల్యాండ్ లార్డ్ ఆర్డిబి లెజెండ్ ఇరువురి మధ్య కొన్ని అవగాహన లోపంతో ఆర్డిబి సంస్థ జిహెచ్ఎంసి నుండి అక్యుపేషన్ అప్లై చేయకుండా వెళ్లిపోయారని తరువాత ప్రాజెక్టులో విల్లాస్ కొనుగోలు చేసుకున్న తాము ఫండ్స్ కలెక్ట్ చేసుకొని కమ్యూనిటీ ని డెవలప్మెంట్ చేసుకున్నామని కానీ ల్యాండ్ లార్డ్ సంస్థ తనకు సంబంధించిన 11 విల్లాస్ కు ఎటువంటి మెయింటనెన్స్ ఒక్క రూపాయి ఇవ్వకుండా, ఇక్కడే నివసిస్తున్న వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఇప్పటికే ఆ విషయమై పోలీసులకు పిర్యాదు కూడా చేశామన్నారు. కానీ కక్ష్య పెంచుకున్న ల్యాండ్ లార్డ్ సంస్థ వారి వ్యక్తులతో ఎక్కడ నివసిస్తున్న వారిపై కేసులు పెట్టారు. ఈ క్రమంలో న్యాయస్థానం నుండి తమ మనుషులు ఎప్పుడైనా, ఎక్కడైనా తిరుగోచ్చని, వారికి సంబంధించిన విల్లాస్ లోకి ఎవరు రావొద్దని కోర్ట్ ఆర్డర్ ఇచ్చింది. దాంతో ల్యాండ్ లార్డ్ సంస్థ వారు



కమ్యూనిటీ హాల్ కి తాళం వేసుకొని వెళ్లిపోయారు. ఇలాంటి వ్యక్తుల నుండి లెజెండ్ మ్యారి గోల్డ్ లో ప్రశాంతంగా ఇళ్ళు కొనుక్కున్న వారు ఉండాలంటే ల్యాండ్ లార్డ్ వారి మనుషులు చేస్తున్న చర్యలను ఆపాలని పోలీసులను, జిహెచ్ఎంసి, ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ . శరత్ చౌదరి వైస్ ప్రెసిడెంట్ వినోద్ జనరల్ సెక్రెటరీ. క్రాంతి,సౌజన్య,లతా, ప్రియాంక, శరణ్య, ఉమాదేవి ,శ్వేత కాలనీ వాళ్లు పాల్గొన్నారు.

# బిజెపి పాలకుల దోపిడీలతో సమరయోధుల త్యాగాలు చిన్న బోతున్నాయి

## ఆప్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భగత్ సింగ్, సుఖ్దేవ్ మరియు రాజ్గురు వంటి స్వాతంత్ర్య సమరయోధులు, అసమాన త్యాగాలు చేసి దేశం కోసం ప్రాణాలు అర్పిస్తే, నేటి బీజేపీ పాలకులు నేడు దేశంలో అంతులేని దోపిడీ చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. దిగ్గజ స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, సుఖ్దేవ్ మరియు రాజ్గురు ల 93 వ వర్ధంతి సందర్భంగా శనివారం దోమలగూడ, ఏవి కాలేజీ వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి డాక్టర్ దిడ్డి సుధాకర్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఎంఏ. మజీద్ తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్ సింగ్, శివరామ్ రాజ్గురు మరియు సుఖ్దేవ్ థాపర్ అనే ముగ్గురు వీర స్వాతంత్ర్య సమరయోధులను బ్రిటిష్ వారు ఉరితీసిన రోజు మార్చి 23 అని, వారు ప్రాణాలు అర్పించి, దేశ స్వాతంత్రం సాధించడంలో మార్గం సుగమం చేసారని గుర్తు చేసారు. బ్రిటిష్ రాజ్ నిరంకుశ పాలకులు హిందువులు, ముస్లింలు, సిక్కులు మరియు ఇతర వర్గాల గొంతును అణిచివేశారని, భగత్ సింగ్ వంటి వ్యక్తులు స్వేచ్ఛ కోసం బ్రిటిష్ రాజ్ యొక్క శాసనాన్ని సవాలు చేసి తమ జీవితాలను త్యాగం చేశారని తెలిపారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తూ దుర్మార్గమైన పాలనా కొనసాగించారని, నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బ్రిటిష్ పాలనా లగే ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తూ దుర్మార్గమైన పాలనా కొనసాగిస్తున్నారని అన్నారు. బిజెపి ముందు తలవంచడానికి సిద్ధంగా లేని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ వంటి ప్రతిపక్ష నేతలను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ మరియు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా వేధిస్తు, బూటకపు కేసులు నమోదు చేసి జైళ్లకు పంపుతున్నారని పేర్కొన్నారు. 2014 నుంచి ఈడీ, సిబిఐ కేసులు నాలుగు రెట్లు పెరిగాయని, 95 శాతం కేసులు ప్రతిపక్ష నేతలపైనే ఉన్నాయని, మోదీ ప్రభుత్వం ఈడీ, సిబిఐ ద్వారా ప్రతిపక్ష నేతలను వేధించడం ఆపకపోతే తీవ్ర ప్రతిఘటన తప్పదని అయన హెచ్చరించారు. ప్రతిపక్ష నేతలపై ఈడీ, సిబిఐ బూటకపు కేసులను నిరసిస్తూ ఈ నెల 26 హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఆమ్ ఆద్మీ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తుందని, రాష్ట్రంలో అన్ని ప్రతిపక్ష పార్టీల నేతలు పాల్గొంటారని డాక్టర్ దిడ్డి సుధాకర్ వెల్లడించారు. ఆప్ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ మల్లంగి మాట్లాడుతూ..,.. ఆనాటి స్వాతంత్ర సమరయోధులు ప్రాణాలు అర్పించి దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్రం తీసుకొచ్చారని, బ్రిటీష్వారు దేశ సంపదను దోచుకున్నవిధంగానే నేడు బిజెపి భారతదేశాన్ని దోచుకుంటుందని ఆరోపించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఏ పాత్రలేని బీజేపీ ను ప్రజలు తరిమికొట్టే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్ అధికార ప్రతినిధులు అక్షయ్, జావీద్ షరీఫ్, దివ్యంగా కమిటీ చైర్మన్ దర్శనం రమేష్, నేతలు కొడంగల్ శ్రీనివాస్, మౌనిక, రాకేష్ రెడ్డి, అనుజ్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి రెడ్డి ట్రెడిషనల్ డిజైనర్ స్టూడియోలో వీవర్స్ సేల్స్ ప్రదర్శన



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ప్రముఖ ట్రెడిషనల్ డిజైనర్ గాయత్రి రెడ్డి స్టూడియోలో శనివారం వీవర్ సేల్స్ ప్రదర్శనను నిర్వహించారు. కార్య క్రమంలో ప్రముఖ నటి స్పందన పాల్గొని కొత్త తరం వస్త్ర సేకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి స్పందన గాయత్రి రెడ్డి తో కలిసి మాట్లాడారు. ఈ ప్రదర్శనలో ప్రధానంగా 2024 సమ్మర్ వెడ్డింగ్ సీజన్ కోసం బ్రైడల్ కలెక్షన్ ఆవిష్కరిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు.... ఈ ప్రదర్శనలో కొనుగోలు చేసేవారి కోసం 30% ప్రత్యేక తగ్గింపు ధరలను అందిస్తున్నట్టు గాయత్రి రెడ్డి పేర్కొన్నారు. బ్రైడల్ వస్త్రాలలో ప్రధానంగా కంజీవరం, కోటా, ఆర్ని , గద్వాల్ చీరాల, పైథాని వంటి వస్త్ర శ్రేణులతో పాటు అనుభవజ్ఞులైన వీవర్స్ స్వయంగా తయారుచేసిన ప్రత్యేక శ్రేణి వస్త్రాలు వినియోగదారులకు అందుబాటులో ఉంటాయని గాయత్రి రెడ్డి పేర్కొన్నారు.

# మడ్ ఫోర్ట్ హర్ట్స్ కాలనీలో సందర్శించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ గణేష్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; కంటోన్మెంట్ నియోజకవర్గం 3 వ వార్డ్ మడ్ ఫోర్ట్ హార్ట్స లో కాంగ్రెస్ నాయకులు శ్రీ గణేష్ సందర్శించారు. ఈ సందర్భంగా బస్తివాసులు పలు సమస్యలను ఆయన దృాఎష్టికి తీసుకువచ్చారు. అనంతరం శ్రీ గణేష్ మాట్లాడుతూ తాను గెల్చిన వెంటనే ఇందిరమ్మ స్ఫూర్తితో రాహుల్ గాంధీ అడుగుజాడల్లో, సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు బడుగు బలహీన వర్గాల అభివృాఎద్ధి ధ్యేయంగా పని చేస్తానని హామీ ఇచ్చారు... అనంతరం మడ్ ఫోర్ట్ కాలనీ అధ్యక్షుడు ఉత్తరయ్య స్థానిక బస్తి మహిళలతో కలిసి పూలమాల, శాలువతో శ్రీ గణేష్ సన్మానించి మా పూర్తి మద్దతు మీకే అని తెలిపారు., ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు

# బిఎన్‌రెడ్డినగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శనివారం డివిజన్ పరిధిలోని బిఎన్‌రెడ్డినగర్ ఫేస్-1 కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో పారిశుద్య కార్మికుల పనితీరును పరిశీలించారు. కాలనీల పరిశుభ్రత విషయంలో కార్మికులు అప్రమత్తంగా ఉండాలని కాలనీల్లో ఉండే చెత్త చెదారాలను తొలగించాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ కార్మికులకు సూచించారు. కాలనీల పరిశుభ్రతలో కాలనీ సంక్షేమ సంఘాలు కూడా ప్రత్యేక చొరవ చూపాలని, కాలనీల వాసులు చెత్తను చెత్త రిక్షాకే వేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీ ప్రదేశాల్లో చెత్తను వేసే వారిని గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జైపాల్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జతీయ ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు అపూర్వ స్పందన



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఓరియంట్ స్ప్రెక్ట్రా అధ్వర్యంలోఅంతర్జతీయ

ఏడ్యుకేషన్ ఫెయిర్ కు అపూర్వ స్పందన లభించింది హైదరాబాద్ లోని తాజ్ డెక్కన్ హోటల్ లో ఒక రోజు ఎడ్యుకేషన్ ఫెయిర్ ఎర్పాటు చేసారు ఈ సందర్భంగా ఓరియంట్ స్ప్రెక్ట్రా మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విదేశాల్లో చదువుకోవాలి అనే విద్యార్థులకు ఇ వేదిక చక్కని అవకాశం అని అన్నారు.వివిధ దేశాల్లోని యూనివర్శిటీలు అందిస్తున్న కోర్సులు, ఫీజులు, హాస్టల్ సదుపాయాలు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.యాభై పైగా విదేశీ యూనివర్సిటీ ల నుంచి ప్రతినిధులు వచ్చారు అని అన్నారు.విద్యార్థులకు విదేశాలకు ఎలా వెళ్ళాలి ఎలా చదువు కోవాలి అనే విషయాలపై అవగాహన కోసం ఈ యొక్క ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించామని ఓరియంట్ స్ప్రెక్ట్రా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.దళారులను నమ్మి మోసపోవద్దు అని విదేశాలకు వెళ్లే విద్యార్థులు ముందే తగిన జాగ్రత్తలు పాటిస్తే ఏలాంటి ఇబ్బంది ఉండదు అని ఆయన అన్నారు.ఇ ఫేయర్ లో సుమారు పదిహేను వందలు పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్కాపూర్ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి దంపతులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మణికొండలోని అల్కాపూర్ కాలనీలో గల రామాలయంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సంగీతారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజలందరూ నిత్యం దైవ సేవలో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. దేవుని మనస్ఫూర్తిగా నమ్మిన వారికి ఎటువంటి అపదలు రాకుండా ఆ భగవంతుడే కాపాడుతాడు అన్నారు. కొద్ది రోజుల క్రితమే ప్రధాని మోడి చేతుల మీదుగా అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ ఎంతో ఘనంగా నిర్వహించుకున్న విషయం తెలిసిందే అని అన్నారు.

# క్షయ వ్యాధిని అరికడదాం

**• నేడే అంతర్జాతీయ క్షయ వ్యాధి దినోత్సవం • డాక్టర్. విశాల్ కుమార్ చిటికేశి**

**• కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్, • కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్**

హైదరాబాద్ మేజర్ న్యూస్: ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయ (టిబి)వ్యాధి దినోత్సవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అవును మనం క్షయ వ్యాధిని అంతం చేయగలం అనే థీమ్ తో ముందుకు వెళ్తున్నారు. ఇప్పటికీ మన దేశంలో ప్రతి రోజూ 1400 మందికి పైగా ఈ వ్యాధి వల్ల మరణిస్తున్నారంటే...ఈ వ్యాధి ఎంత ప్రాణాంతకరమో మనం అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యాధికి నివారణ, చికిత్స ఉన్నా...వ్యాధి గురించి సరైన అవగాహన లేకపోవడం వల్ల వ్యాధి నిర్ధారణ, చికిత్సలో,,టిబి సమూల నిర్మూలనలో ఎన్నో అవాంతరాలు ఎదురవుతున్నాయి.ఈ క్షయ వ్యాధి 'మైకోబాక్టీరియం ట్యుబర్కులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఊపిరితిత్తులు లేదా గొంతు టిబి ఉన్న రోగి దగ్గినప్పుడు లేదా మాట్లాడినప్పుడు వెలుబడే తుంపరలు ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి పీల్చినప్పుడు ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. టిబి వ్యాధి సాధారణంగా ఊరిపితిత్తులకు సంక్రమిస్తుంది. కొన్ని సార్లు ఈ వ్యాధి మెడ చుట్టూ ఉన్న లింఫ్ గ్రంథులకు (లింఫ్ నోడ్ టిబి), వెన్నెముకకు (స్పైన్ టిబి), మెదడు (టిబి మెనింజైటిస్), గుండెకు, ఎముకలకు మరియు కీళ్లకు ఇలా మన శరీరంలో ఏ అవయవానికైనా రావచ్చు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారు ఈ వ్యాధి బారిన పడతారు.గత 2 దశాబ్దాలుగా భారతదేశంలో క్షయవ్యాధి సంభవం తగ్గుతోంది. దీనికి విరుద్ధంగా, మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ టీబీ సంభవం ముఖ్యంగా కొత్త ప్రారంభంలో టీబీ నిర్ధారణలో పెరుగుతోంది.న్యూక్లియిక్ యాసిడ్ యాంప్లిఫికేషన్ అంటే ్రా ఆధారిత పరీక్షల ఆధారంగా టీబీ మరియు డ్రగ్ రెసిస్టెన్సీని నిర్ధారించడానికి అందుబాటులో ఉన్న వివిధ రకాల డయాగ్నోస్టిక్ల గురించి వైద్య సోదరులలో కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఉంది. ఈ పరీక్షలు చాలా ప్రారంభ దశలో టీబీ నిర్ధారణలో విప్లవాత్మక మార్పులు చేశాయి.చికిత్సా అంశాలలో, బెడాక్విలిన్ మరియు డెలామానిడ్ వంటి డ్రగ్ రెసిస్టెంట్ టిబికి కొత్త ఔషధాల లభ్యత చాలా మంది రోగులకు ఈ వ్యాధి నుండి తక్కువ వ్యవధిలో కోలుకోవడానికి సహాయపడింది.ఊపిరితిత్తుల టిబి



వచ్చిన వారికి దీర్ఘకాలికంగా దగ్గు (రెండు వారాలకు మించి), గళ్ల పడడం, జ్వరం, ఛాతీనొప్పి, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, కొన్నిసార్లు దగ్గినప్పుడు రక్తం పడడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలు ఉన్నవారు సరైన సమయంలో సంప్రదిస్తే, వారికి ఛాతి ఎక్స్రే లేదా సి.టి స్కాన్, గళ్ల పరీక్ష మరియు టిబి రెసిస్టెన్స్ వంటి వివిధ పరీక్షలు నిర్వహించి ఈ వ్యాధిని గుర్తిస్తారు. సరైన సమయంలో వ్యాధి నిర్ధారణ చేస్తే మందులతో ఈ వ్యాధిని వంద శాతం నయం చేయవచ్చు. అయితే ఈ చికిత్స సమయం 6 నెలల వరకు ఉంటుంది. ఈ 6నెలల సమయంలో, పల్మోనాలజిస్ట్ వైద్యుని పర్యవేక్షణలో క్రమం తప్పకుండా మందులను వేసుకోవాలి. కొంత మంది కొన్ని వారాల చికిత్స అనంతరం జ్వరం, దగ్గు వంటి లక్షణాల నుండి ఉపశమనం పొందాక, వైద్యులను సంప్రదించకుండా మందులు వేసుకోవడం మానేస్తారు. ఇలాంటి వారిలో మందులకు లొంగని టిబి (డ్రగ్ రెసిస్టెంట్ టిబి) లేదా టిబి జబ్బు రెండోసారి రావడం, ఊపిరితిత్తులలో దీర్ఘకాలిక సమస్యలు వేధించడం జరగచ్చు.డ్రగ్ రెసిస్టెంట్ టిబి వచ్చిన వారు ద్వితీయ శ్రేణి టిబి మందులు 9 నుండి 24 నెలల వరకు వాడాల్సివస్తుంది. ఈ చికిత్సలో వాడే మందులకు ఒకింత దుష్ప్రభావాలు ఎక్కువ కనుక, తరుచూ రక్త పరీక్షలు,గుండె పరీక్షలు, వినికిడి మరియు కంటి పరీక్షలు చేయాల్సి వస్తుంది. టిబిని త్వరగా గుర్తించడం, 6 నెలల చికిత్స క్రమం తప్పకుండా వాడడం ద్వారా చాలా వరకు ప్రమాదకర డ్రగ్ రెసిస్టెంట్ టిబి పెరగకుండా నియంత్రివచ్చు.మాస్క్ ధరించడం, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు చేతి రుమాలు అడ్డుపెట్టుకోవడం వంటి జాగ్రత్తల ద్వారా టిబిని అరికట్టవచ్చు. మనమందరం బాధ్యతతో వ్యవహరించి టిబి ని సమూలంగా నిర్మూలిద్దాం.

# అనుములకు సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారకరామారావు ఆడిటోరియంలో 2022 సంవత్సరానికి గాను అనుమల శ్రీనివాస్ కి కీర్తి పురస్కార ప్రధానం జరిగిందిగత 19 సంవత్సరాలుగా ఉభయ రాష్ట్రాల లో గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు విశేషమైన కృషి చేసినందుకు అయ్యంకి వెంకటరమణయ్య స్మారక పురస్కారం పేరు మీదగా ఇచ్చే కీర్తి పురస్కారం ప్రదానం చేశారు.హైదరాబాద్ నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ డైరెక్టర్ మంగారి రాజేందర్ గారు మరియు విశ్వ విద్యాలయ ఉపకల ఉపకులపతి తంగడ కిషన్ రావు గారు రిజిస్టార్ బట్టు రమేష్ గారు చేతుల మీదుగా సన్మానం జరిగింది.

# ప్రభుత్వ న్యాయవాదికి సన్మానం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాదిగా (జిపి) ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన వికారాబాద్ జిల్లాకు చెందిన ఎం. రాజ్ కుమార్ ను తోటి (2003 బ్యాచ్, ఎల్లారెడ్డి గూడా లోని పడాల రామిరెడ్డి న్యాయ కళాశాల) న్యాయవాదులు సన్మానించారు. యూసుఫ్ గూడా లో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాదులుకర్దాస్ పవన్, ఎం పెంటారెడ్డి, నాయిని రవీందర్ రెడ్డి, జయరాజ్, భాస్కరాచారి, సతీష్, ఇంద్రసేనారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, వెంకట్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, దాసరి వేణుగోపాల్, వి. రమణ రెడ్డి, ఎం.రాజేష్ యాదవ్, శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద, కార్పొరేట్లకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్‌కు ఘనమైన నివాళి

**డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్**

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మతోన్మాద, కార్పోరేట్ లకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి అని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. షాహిద్ సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వారికి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఆనాటి ముగ్గురు అమరులు చేసిన త్యాగం ఈ దేశ ప్రజలు మరువలే నిది అలాంటి పోరాటమే ఈరోజు దేశంలో ఉన్న పాలక మతోన్మాద బిజెపి ప్రభుత్వం పైన పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై ఆదివాసులపై మైనార్టీలపై దాడులను తీవ్రత తరం చేసి రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలు రాస్తున్న బీజేపీపై భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించవలసిన అవసరం ఉందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కంటే భయంకరమైనటువంటి మతోన్మాదాన్ని ఈ దేశంలో ప్రేరేపిస్తూ దేశంలో మత చిచ్చు రేపుతున్న మతోన్మాదులను వారి ఆలోచన విధానాలను వారి వల్ల ఈ దేశానికి జరిగేటువంటి నష్టాన్ని ప్రజలందరూ గమనించాలి.ఒకవైపు హిందూ రాష్ట్ర హిందువుల కోసం అని ప్రచారం చేస్తూ దేశమంతగా కార్పొరేటీకరణను వేగవంతం చేయడం హిందుత్వ ఫాసిస్టుల వ్యూహం. అందుకే దేశంలోని సమస్త ప్రజల సంపద కార్పొరేట్ల పరం అవుతుంది.



గతంలో ఎన్నడూ లేనంతగా పబ్లిక్ ఆస్తులన్నీ ప్రైవేటీకరణ పేరుతో అమ్మి వేస్తున్నారు. పేరుకే హిందూ దేశం. కానీ హిందూ ప్రజలకు కూడా ఈ దేశ ప్రాకృతిక వనరుల మీద ఎటువంటి అధికారం ఉండదు. ఇవన్నీ పెట్టుబడిదారీ కార్పొరేట్ శక్తుల సంపదను పెంచడానికే తప్ప సాధారణ ప్రజల కోసం కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ రాజ్ కుమార్, జేరుపోతుల కుమార్, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర సమితి సభ్యులు ఎర్రోళ్ల రాజయ్య, మద్దిల దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'మీ పేరెంట్స్ ఆపదలో ఉన్నారంటూ కాల్ వస్తే...?!'

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ఃమీ పేరెంట్స్ ఆపదలో ఉన్నారంటూ" –గుర్తు తెలియని వారి నుండి ఫోన్ వచ్చిందా?..వెంటనే ఆందోళన చెందకండి... ఆ విషయం నిజమో కాదో క్రాస్ చెక్ చేసుకోవాలి. ఈ సంఘటన కర్ణాటక హుబ్లీలో జరిగింది.పేరెంట్స్ ఆపదలో ఉన్నారంటూ , పేరెంట్స్ విచారంగా ఉన్న వాయిస్ విన్పించి పోలీసు కస్టడీలో ఉన్నారంటూ చెప్పి ,పరిస్థితుల నుండి బైటపడేందుకు రూ50వేలు చెల్లించాలఅంటూ ఓ యువకుడిని మోసం చేసి సంఘటన వెలుగుచూసింది. మన నగరంలో కూడా ఇలాంటి కాల్స్ వస్తే ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది..ఫేక్ కాల్స్‌ను క్రాస్ చెక్ చేసుకోవాల్సిన అవసరం వుంది. ఫేక్ కాల్స్‌తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.పోలీసులను ఆశ్రయించాలి.

# అధిష్టానం కార్యకర్తల ఆవేదనను అర్థం చేసుకోవాలి

సంగారెడ్డి మేజర్ న్యూస్ ; పార్టీ జెండా పట్టుకోవడానికి.ఫ్లెక్సీలు కట్టడానికి,ఓటర్లను ఓటు అడగడానికి.పోలింగ్ బూత్ లో కూర్చోవడానికి ఓట్లు వేయించడానికి గెలిస్తే బాణాసంచ కాల్చడానికి తేడా వస్తే జైలు వెళ్లడానికి నాయకుల వర్ధంతిలు జయంతులు చేయడానికి నాయకులపై పూలు చల్లడానికి సభలకు జనాలను తరలించడానికి తరలించిన జనాలను బాగోగులు చూసుకోవడానికి అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రభుత్వ పథకాలను ఎప్పటికప్పుడు వివరించడానికి ప్రతిపక్ష పార్టీలు పార్టీపై బురదలు అయినప్పుడల్లా దీటుగా సమాధానం చెప్పడానికి పార్టీని ఎలా గెలిపించాలో అని కార్యకర్తల మీటింగ్ లు పెట్టుకోవడానికి మాత్రమే పార్టీ కార్యకర్తలు అవసరమా.కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు ఎవరైతే తన భుజాల మీద వేసుకొని పార్టీని కార్యకర్తల కష్టాలను గుర్తించి నేనున్నానని భరోసా కల్పించి ముందుకు తీసుకెళ్లి పార్టీని బతికించిన నాయకులను ఎప్పుడు ఎల్లప్పుడూ మర్చిపోవద్దు కానీ ఎన్నో సమస్యల నుంచి కష్టపడుతున్న కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకోవడానికి మాత్రం పనికిరారు కార్యకర్తలు ఎందుకంటే కార్యకర్తలు దగ్గర డబ్బులు ఉండవు సంపద ఉండదు పార్టీ నాయకులు జై కొట్టమంటే జై కొట్టాలి ధర్నాలు చేయమంటే ధర్నాలు చేయాలి దీక్షలు చేయమంటే దీక్షలు చేయాలి అదే కార్యకర్తలు కొత్తగా వస్తున్న నాయకులను తీసుకోవాలా వద్దా అని అభిప్రాయాలు మాత్రం తెలుసుకోరు నాయకులకు కావాల్సింది డబ్బున్న నాయకులే తప్ప కష్టపడుతున్న కార్యకర్తల అభిప్రాయాలు ఇష్టమా లేదా అనే అడిగే నాయకులే కరువయ్యారు.అధికారం ఏకేదాకా ఒక మాట అధికారంలోకి వచ్చాక ఇంకో మాట అసలు నాయకులకు తెలియాల్సింది ఏందంటే ఈ కార్యకర్తలే జండాలు మూసి జై కొడితేనే ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందని గుర్తించుకోవాలి ఏ కార్యకర్తలు అయితే అధికారం మీద గద్దెన కూర్చోబెట్టారో ఆ కార్యకర్తలు అనుకుంటే తిరిగి పాతాళంలోకి దించుతారని మర్చిపోవద్దు.. ఎన్నికల్లో మన పార్టీ అభ్యర్థి మీద సవాలు విసిరి అబాండాలు మోసి కార్యకర్తల కష్టమంత వృధా చేసి అవసరం కోసం వాడుకునే నాయకులను తిరిగి పార్టీలోకి తీసుకోవడం మంచిది కాదు ఒకటి గుర్తుపెట్టుకోండి కార్యకర్తల కష్టం మీద ప్రభుత్వాలు ఏర్పడ్డాయని ఇది ఒక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా మా ఆవేదనను మా బాధను అర్థం చేసుకుంటారని తెలియజేస్తున్నాం.

# జర్నలిస్టుల డిమాండ్‌లు కేంద్రం పరిష్కరించాలి

## టియూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి డిమాండ్

### మెదక్‌లో భగత్ సింగ్‌కు నివాళులు





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : జర్నలిస్టుల డిమాండ్ లు కేంద్రం పరిష్కరించాలని టియూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి డిమాండ్ చేశారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) పిలుపు మేరకు షాహిద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా శనివారం మెదక్ పోస్ట్ ఆఫీస్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రధాన అంశాలపై దృష్టి పెట్టాలని జర్నలిస్ట్ డిమాండ్ డేగా పాటించాలని నిర్ణయించిందన్నారు. ప్రెస్ కమిషన్ చివరి నివేదిక 1982లో వెలువడింది. గత నాలుగు దశాబ్దాలుగా దేశంలో ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా రాకతో మీడియా దృష్టాంతంలో పెనుమార్పు వచ్చింది. మీడియా సమస్యలను పరిష్కరించడానికి కొత్త మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి.జర్నలిస్టులు, మీడియా సంస్థల భద్రత కోసం, ఆ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి జర్నలిస్టులకు స్వేచ్ఛ చాలా ముఖ్యమైనదన్నారు. ఆ స్వేచ్ఛ అంతకంతకూ దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల భద్రత, రక్షణ, మీడియా స్వేచ్ఛ కోసం కేంద్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల కోసం వేజ్ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. 2007 సంవత్సరంలో మజితియా వేజ్ బోర్డ్ ఏర్పాటు చేయబడింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులకు వేతనాలు రెండుసార్లు సవరించబడ్డాయి, అయితే వార్తాపత్రిక పరిశ్రమ ఉద్యోగులు ఎక్కువగా పొడిగా మిగిలిపోయారు.

ఈ సమస్యలు చాలా ముఖ్యమైనవన్నారు.

**వినతిపత్రాలు అందజేత**

అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలతో పాటు వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు కూడా మా డిమాండ్‌లకు మద్దతివ్వాలని కోరుతూ బిజెపి అధ్యక్షులు నాయని ప్రసాద్, కాంగ్రెస్ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు గౌడ్ లకు వినతిపత్రాలు అందజేశారు. రాబోయే ఎన్నికలలో మీ అజెండాలో వాటిని చేర్చవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర దాడుల వ్యతిరేక కమిటీ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్, ఐజేయు మాజీ సభ్యులు కంది శ్రీనివాస్ రెడ్డి, ఫారూక్ హుస్సేన్, జిల్లా నాయకులు సుమన్, ఫసియుద్దీన్, మురళీధర్, చింతల రమేష్, సిద్దేశం, రామన్న, గిరి, సుధాకర్, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్, చంద్రశేఖర్, వసీం తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగునికి అండగా నిలిచిన సాయి చరణ్ గౌడ్

రామచంద్రాపురం: రామచంద్రపురం మేజర్ న్యూస్ : పేద కుటుంబానికి చెందిన వికలాంగునికి యువ నాయకుడు బాలగొని సాయి చరణ్ గౌడ్ అండగా నిలిచారు. రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మునిసిపల్ పరిధిలోని వెలిమెల తండాకు చెందిన వికలాంగునికి సొంత ఖర్చుతో శనివారం తెల్లాపూర్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బాలగొని రాములు గౌడ్ కుమారుడు, యువ నాయకుడు బాలగొని సాయి చరణ్ గౌడ్ కృత్రిమ కాలును పెట్టించారు. ఈ సందర్భంగా సాయి చరణ్ గౌడ్ మాట్లాడుతూ... వెలిమెల తాండకు చెందిన వికలాంగునికి కృత్రిమ కాలు అవసరం ఉన్నదని తమ దృష్టికి రావడంతో తమకు తోచిన విధంగా కృత్రిమ కాలును పెట్టించడం జరిగిందని అన్నారు. మా నాన్న, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాములు గౌడ్ కోరిక మేరకు పేద ప్రజలకు తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు ఎలాంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తోడ్పాటును అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.



# దెబ్బతిన్న పంటలను పరిశీలించిన..ఏడీఏ



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని లక్ష్మీపూర్, వడ్లూర్ గ్రామాలలో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను శనివారం ఏడీఏ మహేష్ ఏవో సంతోష్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఏడీఏ మహేష్ మాట్లాడుతూ వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటల వివరాలను మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో నివేదిక రూపొందిస్తున్నారని.33% పంట నష్టం జరిగిన రైతుల వివరాలను రూపొందించి సమగ్ర నివేదికను జిల్లా వ్యవసాయ అధికారులకు అందజేస్తామని తెలిపారు.ఈ పరిశీలనలో ఆత్మ అధికారి సాయిచరణ్,ఏఈవో సాయి శంకర్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా రఘునందన్ రావు జన్మదిన వేడుకలు



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు జన్మదిన వేడుకలు నారాయణరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు పొన్నాల బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని నారాయణరావుపేట కేంద్రంలో జరిగే వేడుకలలో ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్, పొన్నాల బాబులు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో మన నారాయణరావుపేట మండలంలో అత్యధికంగా రఘునందన్ రావు కు భారీ మెజార్టీతో ఓట్లు సాధించే దిశగా మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రఘునందన్ రావు మెదక్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించే దిశగా మనం ముందుకు సాగాలని బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామకంఠం భూమిని కాపాడిన అధికారులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ; సంగారెడ్డి పట్టణంలోని రాజంపేటకు సంబంధించిన రాజరాజేశ్వరి ఆలయం పక్కన గ్రామ కంఠం భూమిలో అక్రమంగా వెలిసిన కబ్జా చేస్తున్న పలకలను కుల్చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి రాజంపేట వాసులు అక్కడ కామ దహనము నిర్వహిస్తున్నారని రాజంపేట వాసులు తెలిపారు. శనివారం నాడు అక్రమ కబ్జా చేస్తున్నారని తహసిల్దార్ కి మున్సిపాలిటీ అధికారులకుసమాచారం ఇచ్చారు. తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామకంఠం భూమి గ్రామానికి సంబంధించిన కార్యక్రమాలకు వినియోగించుకోవాలని అక్రమ కబ్జాలు చేయకూడదని వివరించారు. పోలీసుల సహకారంతో మున్సిపాలిటీ అధికారులు అక్రమ కబ్జాను తొలగించారు. రాజంపేట కాలనీవాసులు మాట్లాడుతూ గుడి పక్కకు కట్టిన ఇల్లు మొత్తం అక్రమ కబ్జాలే నాని మున్సిపాలిటీ అధికారులకు తెలిపారు అనంతరం వారు ఆ ఇళ్ల గురించి పరిశీలిస్తామని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పోలీసులు తదితరులు పాల్గొన్నారు.